

# ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో లాస్ట్ మైల్ డెలివరీ పొడవు

ఉపాధి హామీ(NREGA) చెల్లింపులను పొందడంలో

# ITDA PADERU

*Integrated Tribal Development Agency*

*Paderu is a town located in the Indian state of Andhra Pradesh.*



**Covers 11 Mandals**

**90% Tribal Population**

**Geographically remote and inaccessible**

**Pervasive network and infrastructure issues**



*1/3 of Paderu Villages don't have transport facility*



*104 Panchayats without connectivity*

## 1. నేపథ్యం

ఆంధ్రప్రదేశ్‌లోని సమీకృత గిరిజన అభివృద్ధి ఏజెన్సీల (ఐటీడీఏలు) ప్రాంతాలలో పనిచేసిన మా అనుభవంలో క్లిష్టమైన భూభాగం, మౌలిక సదుపాయాల కొరత, తక్కువ స్థాయి ఆర్థిక అక్షరాస్యత-సాంకేతిక పరిజ్ఞానం, సమాచారం లోపం కలిగిన జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉండడం వలన చివరి మైలు[1] సేవలు పొందడం ఈ ప్రాంతాల్లో నివసించే వారికి కష్టం

చారిత్రాత్మకంగా, షెడ్యూల్డ్ తెగలు ఐటీడీఏ ప్రాంతంలో గణనీయమైన జనాభాలో ఉన్నారు; ఉదాహరణకు పాడేరు ఐటీడీఏలో 90% గిరిజనులే. ఈ ప్రాంతంలో, టెలికాం సిగ్నల్స్ అందుబాటులో లేని గ్రామ పంచాయతీలు 104 ఉన్నాయి[2]. దీనికి తోడు పాడేరు ఐటీడీఏ పరిధిలోని దాదాపు మూడింట ఒక వంతు గ్రామాలకు రవాణా సౌకర్యాలు లేవని గిరిజన సంక్షేమ శాఖ నివేదిక నుండి తెలుస్తుంది.

---

1. గ్రామీణ భారతదేశంలోని కార్మికులు బ్యాంకులు మరియు ఇతర డిస్బర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి కష్టపడి సంపాదించిన డబ్బును పొందేందుకు అనేక అడ్డంకులు మరియు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లను 'చివరి మైలు సవాళ్లు'గా పేర్కొంటారు.
2. పాడేరు ఐటీడీఏ 11 మండలాలలో 244 గ్రామ పంచాయతీలు ఉండగా 104కు రవాణా సౌకర్యం లేదు.




ఐటీడీఏ పాడేరు ప్రాంతంలో చాలా తక్కువ ఆర్థిక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి, ప్రతి 34,000 మందికి ఒక బ్యాంకు శాఖ మాత్రమే అందుబాటులో ఉంది[3]. పాడేరు ఐటీడిఏలోని 3,803 గ్రామాలలో స్థానికులకు బ్యాంకింగ్ లావాదేవీలను సులభతరం చేయడానికి దాదాపు 154[4] బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్లు (BC) ఉన్నారు.

రాష్ట్రంలోని దాదాపు 28 లక్షల ఆదివాసీ కుటుంబాలకు మొత్తం వివిధ నగదు బదిలీ పథకాల ద్వారా అక్టోబర్ 2019 నుండి జూన్ 2021 వరకు 4289 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ కుటుంబాలన్నీ బ్యాంకుల నుంచి నగదు తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున, బ్యాంకులు తదితర ఏజెన్సీలపై సంబంధిత ఒత్తిడి గణనీయంగా పెరిగింది. ఈ అధ్యయనం నిర్వహించడానికి ఇది ఒక ప్రధాన కారణం. ఈ సందర్భంలో, చివరి మైలు అడ్డంకులను వాటి స్వభావంపై అంతర్దృష్టులను పొందడం, వాటి పరిమాణాన్ని అంచనా వేయడం మరియు వారి వేతనాలకు కార్మికుల ప్రాప్యతను పెంచే చర్యలను గుర్తించడం చాలా కీలకం.

3. మార్చి 2022 నాటికి దేశంలోని 7692 మంది వ్యక్తులకు సగటున 1 బ్యాంక్ బ్రాంచ్ అందుబాటులో ఉంది, ‘ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ఇన్ ఇండియా’ నివేదిక నాబార్డ్ ట్రెండ్ రిపోర్ట్ - 2022.
4. RTI జవాబు




## 2. స్టడీ ఫోకస్

అధిక సంఖ్యలో గిరిజన కుటుంబాలు వివిధ నగదు బదిలీ కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందుతున్నప్పటికీ, మా అధ్యయనం NREGA వేతనాలను కలెక్ట్ చేసుకునేటపుడు ప్రజల అనుభవాలను అర్థం చేసుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అలా చేయడం ద్వారా వేతనాలను సేకరించేటప్పుడు వ్యక్తులు ఎదుర్కొనే సవాళ్లపై మరింత ఖచ్చితమైన అవగాహనా పొందడం మా లక్ష్యం. ఏదేమైనా, అన్ని నగదు బదిలీ పథకాలలో నగదు కలెక్ట్ చేసుకోవడంలో ప్రజల అనుభవాలు ఒకే విధంగా ఉండవచ్చని భావించడం సమంజసం.

NREGA కార్మికులు తమ నగదు కలెక్ట్ చేసుకోవడంలో ఎదుర్కుంటున్న సవాళ్లను రెండు విస్తృతమైన పార్శ్వాలుగా విభజించాము. 1.సమయం, వ్యయానికి సంబంధించిన సవాళ్లు 2.పారదర్శకత, జవాబుదారీతనానికి సంబంధించిన సవాళ్లు.

గిరిజన ప్రాంతాలలో కార్మికులకు నాలుగు ప్రాథమిక రకాల నగదు పంపిణీ ఏజెన్సీలు అందుబాటులో ఉన్నాయి: బ్యాంకు శాఖలు, కస్టమర్ సర్వీస్ పాయింట్లు(CSPలు),- వ్యాపార కరస్పాండెంట్‌లు (బీసీలు), మరియు ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్లు (ATMలు).

బ్యాంక్ శాఖలు అనేక రకాల ఆర్థిక సేవలు అందించే వాస్తవ స్థానాలు. ఆధార్ ఆధారిత ప్రామాణీకరణను (Aadhaar enabled payment system, AEPS) ఉపయోగించి వినియోగదారులు CSPల వద్ద పరిమిత సంఖ్యలో సేవలను పొందవచ్చు. ఆధార్ ఆధారిత ప్రామాణీకరణతో కూడిన శీఘ్ర బ్యాంకింగ్ లావాదేవీలను అందించడానికి BCలు పాయింట్ ఆఫ్ సర్వీస్ (PoS)ని కలిగి ఉంటారు. ATM లు సాధారణ లావాదే-వీలు చేయడానికి వినియోగదారులను అనుమతించే పరికరాలు. ఈ నగదు పంపిణీ ఏజెన్సీలన్నింటిలో కార్మికుల అనుభవాలను తెలుసుకోవడం ద్వారా, నిర్దిష్ట ఏజెన్సీ-లను అసమానంగా ప్రభావితం చేసే ఏవైనా అడ్డంకులు ఉన్నాయేమో గుర్తించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

సర్వే చేయడానికి ఎన్నో ఏళ్లుగా లిబ్ టెక్ ఇండియా బృందం పనిచేస్తున్న పాడేరు ఐటీడీఏను ఎంచుకున్నాం. ఆచరణాత్మక కారణాల దృష్ట్యా, స్థానిక సంతలలో సర్వే నిర్వహించాం. పాడేరు ఐటిడిఏ లో గల 44 సంతలలో 11 ని యాదృచ్ఛి-కంగా ఎంపిక చేసుకున్నాం. ప్రతీ సంత నుండి కనీసం 75 మంది ప్రతివాదు-లను ఇంటర్వ్యూ చేసేం, ఫలితంగా మొత్తం 877 ఇంటర్వ్యూలు జరిగాయి.

సర్వే ఒక్క ఐటీడిఏలో మాత్రమే నిర్వహించబడినందున, ఫలితాలు అన్ని ఐటీడిఏ-లలో ఎదుర్కొన్న సవాళ్లకు పూర్తిగా ప్రాతినిధ్యం వహించకపోవచ్చు. ఏది ఏమైనప్పటి-కీ, ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీడిఏలలో సారూప్యతల వలన సర్వే లో కనుగొన్న అంశాలూ, సిఫార్సులు రాష్ట్రంలోని అన్ని ఐటీడిఏలకు వర్తించవచ్చు. అదనంగా, నగదు బదిలీ పథకాలలో తరచుగా ఎదురయ్యే సవాళ్లు దాదాపుగా ఒకే రకంగా ఉంటాయి కాబట్టి అన్ని నగదు బదిలీ పథకాలలో చివరి మైలు సవాళ్లను పరిష్కరించడంలో సిఫార్సులు సహాయపడతాయి.

ప్రతివాదులలో ATMల ద్వారా వారి వేతనాలను పొందుతున్న కార్మికుల సంఖ్య చాలా తక్కువగా ఉండడం వలన ఆ సమూహానికి సంబంధించిన ఫలితాలను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.




# 3. కనుగొన్న అంశాలు

## 3.1. నగదు పంపిణీ ఏజెన్సీల(Disbursement agency, డిఏ) వాడకం

### 85% కార్మికులు CSPలు/BCలను ప్రాథమిక డి ఏగా ఉపయోగిస్తున్నారు

మెజారిటీ కార్మికులు (85%) కస్టమర్ సర్వీస్ పాయింట్‌లు (CSPలు) లేదా బిజినెస్ కరస్పాండెంట్‌లను (BCలు) తమ ప్రాథమిక డిఏగా ఉపయోగించగా, 12.5% మంది మాత్రమే బ్యాంకు శాఖలను, చాలా తక్కువ భాగం (21 మంది) ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్‌లను (ATMలు) వారి ప్రాథమిక డిఏగా ఉపయోగించారు. ప్రతివాదులు అందరూ అవసరమైనప్పుడు ప్రత్యామ్నాయ లేదా ద్వితీయ డిఏని ఉపయోగించారు. బ్యాంకు శాఖలను ప్రాథమిక డీఏగా ఉపయోగించిన వారిలో, చాలా మంది సీఎస్పీలు/బీసీలను సెకండరీ డీఏగా ఉపయోగించారు. అదే విధంగా , ప్రధానంగా CSPలు/BCలను ఉపయోగించిన కార్మికులు సెకండరీ డి ఏగా బ్యాంకు శాఖలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ATMలను చాలా అరుదుగా సెకండరీ డి ఏగా ఉపయోగిస్తున్నారు.

## 3.2. సమయం మరియు ఖర్చు సంబంధిత సవాళ్లు

వేతనాల ఉపసంహరణకు కార్మికులు తరచుగా చాలా దూరం ప్రయాణిస్తారు, అలానే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తారు. ఈ సవాళ్లను అర్థం చేసుకోవడానికి, మేము డి ఏకి దూరం, అక్కడికి ప్రయాణించడానికి పట్టే సమయం, పర్యటన సమయంలో అయ్యే ఖర్చులు, బహుళ సందర్శనల కారణాలు వంటి ప్రశ్నలపై దృష్టి సారించాము.

ఇవి అనేక అవస్థాపన సమస్యలపై అవగాహనలో సహాయపడతాయి. అవసరమైనన్ని డిఏలు లేకపోవడం, ఉన్నవి కూడా వినియోగదారులకు చాలా దూరంగా ఉండడం, నమ్మదగని విద్యుత్, ఇంటర్నెట్ నెట్వర్క్ లావాదేవీలకు ఆటంకం కలిగిస్తున్నాయి.

## 3.2.1. ప్రత్యక్ష ఖర్చులు

### సగం మంది కార్మికులు రూ. 200 పైగా ఖర్చు చేస్తుండగా, పదో వంతు కార్మికులు డిఏకి వెళ్లి రావడానికి రూ. 400 పైగా ఖర్చు చేస్తున్నారు

ప్రత్యక్ష ఖర్చులు వేతనాలను ఉపసంహరించడానికి ఖర్చు చేసిన డబ్బు, ఇందులో ప్రయాణపు ఖర్చు, వేతనాలను ఉపసంహరించుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటే ఆహారం కొనుగోలు చేయడానికి ఖర్చు అలానే వృద్ధులు, ఒంటరి మహిళలు లేదా వికలాంగులతో పాటూ ఎవరైనా తోడుగా వస్తే వాళ్ళ ఖర్చు కలిపి ఉంటాయి. అందువల్ల, మొత్తం ప్రత్యక్ష ఖర్చులు- ప్రధానంగా డిఏకి దూరం మరియు వేతనాలను ఉపసంహరించుకోవడానికి పట్టే సమయంపై ఆధారపడి ఉంటాయి.




మొత్తంగా, 37% మంది ప్రతివాదులు డిఏ చేరుకోవడానికి 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణించవలసి ఉంటుందని నివేదించారు, ఇదే దూరం ప్రయాణించే వారి సంఖ్య బ్యాంక్ శాఖల విషయంలో 48%, ATMల విషయంలో 58% ఉన్నారు. అదనంగా, ఐటీడీఏ ప్రాంతాలలో, పంచాయతీలు భౌగోళికంగా విస్తరించి ఉన్నాయి, కాబట్టి సాధారణంగా CSPలు/BCలు పంచాయతీ పరిధిలోనే ఉన్నప్పటికీ, ప్రతివాదులు మూడింట ఒక వంతు మంది CSP/BCకి చేరుకోవడానికి 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణించినట్లు నివేదించారు. అదేవిధంగా, తమ ప్రాథమిక డీఏగా బ్యాంకు శాఖలను ఉపయోగించే కార్మికులు ప్రయాణానికి ఎక్కువ సమయం వెచ్చించారు. ఫలితంగా, కార్మికులు డిఏని సందర్శించినప్పుడు తరచుగా పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చింది.

13% మంది కార్మికులు ఎటువంటి ఖర్చులు చేయకపోగా, 50% మంది రూ. 200, మరియు 10% రూ. 400 కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చింది. ATMలను ఉపయోగించే కార్మికులకు ఖర్చులు అత్యధికంగా ఉన్నాయి, 76% మంది రూ. 200, 14% మంది రూ. 400 కంటే ఎక్కువ ఖర్చు చేయడం జరుగుతుంది.

## 3.2.2. పరోక్ష ఖర్చులు

**దాదాపు నాలుగింట మూడో వంతు కార్మికులు కనీసం ఒక రోజు పనిని కోల్పోయారు. వీరిలో నాలుగింట మూడో వంతు మంది 200 లేదా అంతకంటే ఎక్కువ ఆదాయాన్ని వదులుకోవాల్సి వచ్చింది.**




కార్మికులు వేతనాలు ఉపసంహరించుకోవడంలో ఎక్కువ సమయం గడపాల్సిన పరిస్థితులలో వేతనాలను వదులుకోవాల్సినప్పుడు పరోక్ష ఖర్చులు సంభవిస్తాయి. డిఏ లకు ప్రయాణించిన దూరం మరియు వేతనాలను ఉపసంహరించుకోవడానికి పట్టే సమయం కారణంగా, కార్మికులు తమ సొంత జేబులో నుండి డబ్బు ఖర్చు చేయడమే కాకుండా, వారు తరచూ పనిని కోల్పోవాల్సి వస్తుంది, తద్వారా ఆదాయాన్ని కోల్పోతారు. ఇది వారికి అయ్యే ఖర్చులకు అదనం.

దాదాపు నాలుగింట మూడు వంతుల మంది కార్మికులు డిఏను సందర్శించేటప్పుడు పని మానాల్సివచ్చిందని నివేదించారు. పనిని కోల్పోయిన కార్మికులలో, 90% కంటే ఎక్కువ మంది కనీసం ఒక రోజు మరియు 25% మంది కనీసం రెండు రోజుల పనిని కోల్పోతున్నారు . పని కోల్పోయిన వారిలో 95% మంది కార్మికులు రూ. 100 కోల్పోగా, దాదాపు నాలుగింట మూడు వంతుల మంది రూ. 200 లేదా అంతకంటే ఎక్కువ కోల్పోతున్నారు.

ఈ సమస్య అన్ని డిఏ లలో కోల్పోయిన ఆదాయం గణనీయంగా ఉండగా ATM నుండి వేతనాలను పొందే వారిలో 90% రూ. 200 కోల్పోతున్నారు.

## 3.2.3. బహుళ సందర్శనలు

**కార్మికులలో మూడింట ఒక వంతు మంది తమ వేతనాలు జమ చేయబడిందో లేదో తెలియక డి ఏకి బహుళ సందర్శనలు చేసినట్లు నివేదించారు, అయితే సగం కంటే ఎక్కువ మంది కార్మికులు మౌలిక సమస్యల కారణంగా బహుళ సందర్శనలు చేయాల్సి వచ్చింది..**

డి ఏకి బహుళ సందర్శనలు వేతనాలను ఉపసంహరించుకునే సమయాన్ని, ఖర్చును గణనీయంగా పెంచాయి. సాధారణంగా, బహుళ సందర్శనలు రెండు కారణాల వల్ల జరుగుతాయి. ముందుగా, కార్మికుడు డి ఏకి చేరుకుని, వారి వేతనాలు జమ కాలేదని గుర్తించి మళ్లీ మళ్లీ సందర్శించాల్సి వస్తుంది. మొత్తంమీద, ప్రతివాదులలో మూడింట ఒక వంతు మంది డిఏకి వెళ్ళిన తర్వాత వారి వేతనాలు జమ కాలేదని కనుగొన్నారు మరియు ఆరవ ఒకటో  వంతు మంది ఇలా అనేక సార్లు జరిగినట్లు నివేదించారు. NREGA చట్టం కార్మికులకు సరైన మార్గాల ద్వారా వేతన క్రెడిట్ గురించి తెలియజేయాలని ఆదేశించినప్పటికీ, వాస్తవ పరిస్థితులు తరచుగా భిన్నంగా ఉంటాయి.

రెండవది, రద్దీ, నెట్‌వర్క్ సమస్యలు మరియు విద్యుత్ కొరత వంటి మౌలిక సమస్యలు వేతనాలు జమ చేసిన తర్వాత కూడా కార్మికులు తమ వేతనాలను ఉపసంహరించుకోకుండా నిరోధిస్తాయి. 56% మంది కార్మికులు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివేదించారు. నెట్‌వర్క్ వైఫల్యం (38%), రద్దీ (35%) మరియు నగదు అయిపోవడం (20%) అనే మూడు సమస్యల కారణంగా కార్మికులు వేతనాలు ఉపసంహరించుకోకుండా తిరిగి రావాల్సిన పరిస్థితి కల్పిస్తున్నాయి.   బ్యాంకు బ్రాంచ్‌లలో రద్దీ చాలా పెద్ద సమస్య కాగా CSPలు/BCలలో మాత్రం నెట్‌వర్క్ వైఫల్యం. అయితే, ఈ మూడు సమస్యలు ATMల ద్వారా వారి వేతనాలను పొందుతున్న కార్మికులు కూడా నివేదించారు.

## 3.3. పారదర్శకత మరియు జవాబుదారీతనం సంబంధిత సవాళ్లు

మా సర్వే ద్వారా మేము పారదర్శకత (సమాచారానికి ప్రాప్యత) మరియు జవాబుదారీతనం (కార్మికుల సమస్యలను పరిష్కరించే సామర్థ్యం) సమస్యలను మరింత ఖచ్చితంగా అర్థం చేసుకోవాలనుకున్నాము. NREGA అధికారులు లేదా SMS వంటి విశ్వసనీయ మూలాల ద్వారా వేతన జమ గురించి మీకు తెలుస్తుందా అని మేము ప్రతివాదులను అడిగాము. పాస్‌బుక్ అప్‌డేషన్, రసీదులు లేదా SMS ద్వారా వారు తమ లావాదేవీలను ట్రాక్ చేయగలరా అని మేము అడిగాము. చివరగా, వారు ఏవైనా ఫిర్యాదులు చేశారా అని మేము అడిగాము.

### 3.3.1. సమాచార ప్రాప్యత

### సగం కంటే తక్కువ మంది కార్మికులు తమ వేతనాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్వసనీయ వనరుల ద్వారా పొందుతున్నారు.




MGNREGA చట్టం ప్రకారం, కార్మికులకు వారి వేతనాల జమ గురించి తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత. అయినప్పటికీ, సగం కంటే తక్కువ మంది కార్మికులు అధికారిక ఛానెల్‌లు లేదా SMS నోటిఫికేషన్‌ల ద్వారా విశ్వసనీయ సమాచారాన్ని అందుకుంటున్నారు. నోటి మాటగా (22%), గ్రామ వాలంటీర్లు (14%), మరియు డి ఏని సందర్శించడం ద్వారా (17%) వేతన జమ సమాచారం తెలుసుకుంటున్నారు.

వేతన క్రెడిట్ గురించి సమాచారాన్ని తెలియజేయగల ఛానెల్‌లలో, ప్రతివాదులలో ఐదవ ఒకటవ వంతు మంది మాత్రమే మొబైల్ ఫోన్‌ని కలిగి ఉన్నందున ఎక్కువ మంది కార్మికులలకు SMS అనేది ఆచరణీయమైన ఎంపిక కాదు. ఇంకా, ఐటీడీఏ ప్రాంతాలలో పేలవమైన నెట్‌వర్క్ కనెక్టివిటీ కారణంగా మొబైల్ ఫోన్ ఉన్న కార్మికులలకు కూడా సందేశాలు డెలివరీ చేయడం కష్టమవుతుంది. వేతనాలు మరియు ఇతర హక్కుల గురించి సరైన అవగాహనా లేకపోవడం వల్ల కార్మికులు సెక్షన్ 3.2. 3 లో చర్చించిన విధంగా పలు మార్లు డీఏ ని సందర్శించాల్సి వచ్చింది.

## **3.3.2.** లావాదేవీలను ట్రాక్ చేయడం

పదోవన ఒకటవ వంతు కంటే తక్కువ మంది కార్మికులు తమ పాస్‌బుక్‌ను క్రమం తప్పకుండా అప్డేట్ చేపించుకున్నారు. కేవలం నాలుగింట ఒకటవ వంతు మంది ప్రతివాదులు మాత్రమే SMS లేదా ఉపసంహరణపై రసీదు పొందినట్లు నివేదించారు.

గ్రామీణ ప్రాంతాల్లో అందులోనూ ప్రత్యేకించి ఐటీడీఏలలో ఆర్థిక అక్షరాస్యత తక్కువ,, దీనివలన పంపిణీ ఏజెన్సీలకు పౌరులను మోసగించడం సులభం ఔతుంది. పౌరుల ఖాతాల నుండి మోసగించి అదనపు డబ్బును ఉపసంహరించుకోవడం గురించి లెక్కలేనన్ని ఫీల్డ్ కథనాలు ఉన్నాయి, వారికి విత్‌డ్రా చేయబడిన మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే ఇస్తున్నారు. పాస్‌బుక్‌లు మరియు ఉపసంహరణ రసీదులు/SMSల ద్వారా అప్‌డేషన్ పారదర్శకతకు కీలకం అలానే ఈ చర్యలు  చివరికి పౌరులు మోసానికి గురయ్యే సంభావ్యతను తగ్గిస్థాయి.

అన్ని లావాదేవీలు ఒకే చోట నమోదు చేయబడినందున, పాస్‌బుక్‌ల నవీకరణ కార్మికుల వ్యక్తిగత లావాదేవీలను ట్రాక్ చేయడంలో సహాయపడుతుంది. అదృష్టవశాత్తూ, ప్రతివాదులు మొత్తంలో 1.5% మందికి మాత్రమే పాస్‌బుక్ జారీ కాలేదు. అయితే, పాస్‌బుక్‌లు ఉన్నవారిలో, 90% కంటే ఎక్కువ మంది తమ పాస్‌బుక్‌లు ఎప్పుడూ అప్‌డేట్ కాలేదని చెప్పారు. CSP/BC వినియోగదారుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది, 97% మంది తమ లావాదేవీలకు సంబంధించిన రసీదులను అందుకోలేదని చెప్పారు. 58% మంది బ్యాంక్ వినియోగదారులు తమ పాస్‌బుక్‌లు ఎప్పుడూ అప్‌డేట్ కాలేదని చెప్పారు. అందువల్ల, CSPలు/BCలను ఉపయోగిస్తున్న కార్మికులు తమ ఖాతాలను ఎవరైనా తప్పుదారి పట్టించినా లేదా దుర్వినియోగం చేసినా తెలుసుకునే అవకాశం తక్కువ.

| Disbursement agency | % of respondents who had a passbook | % of workers who had a passbook and it was updated | | |
|---|---|---|---|---|
| | | No, never | Yes, sometimes | Yes, always |
| Bank | 98.2 | 58.3 | 27.8 | 13 |
| CSP/BC | 98 | 97 | 2.9 | 0.1 |
| ATM | 100 | 81 | 19 | 0 |
| Overall | **98** | **91.7** | **6.4** | **1.7** |

Table 1: Percentage % of respondents with a passbook who had a passbook and frequency of updation

లావాదేవీలలో పారదర్శకతను నిర్ధారించడానికి మరొక సాధ్యమైన పద్ధతి ఉపసంహరణ-పై SMS/రసీదు పొందడం. ఉపసంహరణలపై క్రమం తప్పకుండా SMSలు/రసీదులను పొందే వ్యక్తుల నిష్పత్తి 27% కంటే తక్కువగా ఉంది. ప్రధానంగా CSPలు/BCలను ఉప-యోగించే కార్మికులలో, కేవలం 23% మంది మాత్రమే ఉపసంహరణలపై SMS/రసీదును పొందుతున్నారు.

## 3.3.3. ఫిర్యాదుల పరిష్కారం

### నాలుగింట ఒకటో వంతు మాత్రమే ఫిర్యాదు చేయగా, కేవలం 10 మంది మాత్రమే రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు

కార్మికులు తమ హక్కులు పొందడానికి ఫిర్యాదులను దాఖలు చేయగలగడం ద్వారా తమ హక్కులు సాకారం చేసుకోవడమే కాక అధికారులను జవాబుదారీగా ఉంచడా-నికి ఫిర్యాదుల చేసే అవకాశం, పరిష్కారం చాలా కీలకమైనవి. దురదృష్టవశాత్తు ఐటీ-డీఏల్లో ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అధ్వానంగా ఉందని సర్వేలో వెల్లడైంది. ప్రతివాదు-లలో నాలుగింట ఒకటో వంతు మాత్రమే తాము ఫిర్యాదును నమోదు చేశామని, కేవలం 10 మంది మాత్రమే వ్రాతపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో చేసినట్లు చెప్పారు. వ్రాతపూర్వకంగా సమర్పించని ఫిర్యాదుల పరిష్కారం గురించి తెలుసుకోవడం అసాధ్యం. అలానే ఫిర్యా-దులను నమోదు చేయడానికి స్థానికంగా అవకాశాలు లేకపోవడం కనిపిస్తుంది. దీనికి ప్ర-త్యక్ష ఉదాహరణ ఐటిడిఏ ఆఫీస్ స్థాయిలో మాత్రమే అటవీ భూములకు సంబంధించిన ఫిర్యాదులను దాఖలు చేయాలి.

# 4. చర్చ

ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీడీఏ ప్రాంతాలలో అనేక సమస్యల కారణంగా  చివరి మైలు పొడవు చాలా ఎక్కువ. ముందుగా, వీరికి అందుబాటులో ఉన్న డీఏలు చాలా తక్కువగా ఉన్నాయి, అలానే చాలా దూరంగా ఉన్నాయి. డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి పట్టే దూరం, సమయం మరియు ఖర్చుపై ప్రభావం చూపుతుంది. రెండవది, పేలవమైన నెట్‌వర్క్ కనెక్షన్ (మొబైల్ మరియు రోడ్డు రెండూ) వంటి మౌలిక సదుపాయాల సమస్య-లు ప్రజలు డబ్బును విత్‌డ్రా చేయడం కష్టతరం చేస్తాయి. తత్ఫలితంగా, ప్రజలు తరచుగా డబ్బును ఉపసంహరించుకోవడానికి చాలా సమయం తీసుకుంటారు, మరియు కొన్ని సమయాల్లో అనేక సందర్శనలు కూడా చేయాల్సి ఉంటుంది. మూడవది, పారదర్శకత లేకపోవడం, డబ్బు ఎప్పుడు జమ చేయబడిందనే సమాచారాన్ని పరిమితం చేయడం లేదా లావాదేవీలను ట్రాక్ చేయడంలో ఇబ్బంది వంటి అనేక సమస్యలకు దారి తీస్తున్నా-యి. నాల్గవది, ఐటీడీఏలలో నివసించే వ్యక్తుల ఆర్థిక అక్షరాస్యత తక్కువగా ఉండటం వలన వారు మరింత మోసానికి గురవుతారు. చివరకు, సరైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లేకపోవడం వల్ల హక్కుల హోల్డర్లు అధికారులను జవాబుదారీగా ఉంచడం మరియు వారి ఫిర్యాదులను పరిష్కరించడం కష్టతరం చేస్తుంది.

అయితే, ఐటీడీఏలలో నివసించే వ్యక్తులకు డీఏల ద్వారా నగదు పొందడంలో కొన్ని సా-నుకూలతలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో నగదు బదిలీలే పథకాల సంఖ్య పెరగడంతో, డీఏల ద్వారా  గిరిజనులకు ఈ హక్కులను పొందడం సాధ్యమైంది. రెండవది, CSPలు/ BCల సంఖ్య పెరగడంతో  నగదు ఉపసంహరణ ఖర్చులు తగ్గాయి. అయితే \, ఈ సాను-కూలతలు ఉన్నప్పటికీ, చివరి మైలు సమస్యలు ఇప్పటికీ ప్రధాన అడ్డంకులుగా ఉన్నా-యని మా అధ్యయనం వెల్లడిస్తోంది .

ఈ స్థితిలో మేము ఈ క్రింది  సిఫార్సులు చేస్తున్నాం.

# 5. సిఫార్సులు

## సరైన మౌలిక సదుపాయాలతో బ్యాంక్ శాఖలు/CSPలు/BCలు పెంచాలి.

- CSPలు/BCలు పనిచేయడానికి అవసరమైన విద్యుత్ మరియు ఇంటర్నెట్ కనెక్టివిటీ మరియు ఆఫ్‌లైన్ సామర్థ్యాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేటట్టు ప్రభుత్వం చూడాలి.
- కార్మికులకు దగ్గరగా బ్యాంకు శాఖలు, CSPలు/BCలు మరియు ATMలను ఏర్పాటు చేయడం ద్వారా డిఏలు కార్మికులకు మరింత అందుబాటులో ఉండాలి అంటే ప్రతి కార్మికుడు నడక దూరంలోనే డి ఏను చేరుకునేటట్లు ఉండాలి.

## అన్ని బ్యాంకు ఖాతాలను ఆధార్‌తోనూ, npci mapper తోనూ లింక్ చేసే భాద్యత ప్రభుత్వం తీసుకోవాలి.

- ఆర్థిక సంస్థలు కార్మికుల ఆధార్ లింక్‌ను, eKYC (బయోమెట్రిక్ లింకింగ్) పూర్తి చేయాలి, తద్వారా వారు CSP/BC సేవలను ఉపయోగించుకోవచ్చు, ఎందుకంటే ఇవి కార్మికులకు చాలా దగ్గరగా ఉంటాయి. మా అనుభవంలో నగదు బదిలీలు చేసే అన్ని పథకాలకు ఇది నిజమని మేము కనుగొన్నాము.

## నిరంతర సమాచార పంపిణీ

- కార్మికులకు తమకు కావాల్సిన పద్ధతిలో వేతన జమ సమాచారాన్ని క్రమం తప్పకుండా పంపిణీ చేయాలి. అందుకోసం మేము తెలంగాణా రాష్ట్రంలో ప్రయత్నించిన సమాచార ఇంటర్వెన్షన్ వాడొచ్చు.

## మెరుగైన జవాబుదారీతనం మరియు ఫిర్యాదుల పరిష్కారం

- పాస్‌బుక్‌లు అందరికీ అందుబాటులో ఉంచాలి మరియు కార్మికుడు కోరినప్పుడల్లా అన్ని డిఏల వద్ద ఉచితంగా అప్‌డేట్ చేయాలి. చెల్లింపు ఏజెన్సీ పాస్‌బుక్‌ను అప్‌డేట్ చేయడానికి నిరాకరిస్తే, ఫిర్యాదు చేయడానికి మరియు వేగవంతమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఉండాలి.
- పాఠశాలలు, అంగన్‌వాడీలు, పంచాయితీ భవనాలు మరియు అన్ని డిఏలు వంటి అన్ని బహిరంగ ప్రదేశాలలో తెలుగులో మీ హక్కులను తెలుసుకోండి (KYR) అనే జాబితాను అతికించాలి. KYR సూచించబడిన జాబితాను అనుబంధం 2 జత పరిచాము.

- పౌరులు గ్రామ వాలంటీర్లు/గ్రామ సచివాలయంలో ఫిర్యాదులను దాఖలు చేసే అవకాశం ఉండాలి. సచివాలయాలు చివరి మైలు వద్ద ఉన్న సమస్యలపై మరియు ఫిర్యాదులను స్వీకరించి తేదీతో కూడిన రసీదు ఇచ్చే సదుపాయం ఉండాలి.
- గిరిజనులు విలేజ్ వాలంటీర్ ద్వారా ఫిర్యాదులను దాఖలు చేయగలగాలి, మరియు వారపు సంతలు అధిక సంఖ్యలో జనాలను ఆకర్షిస్తుంటాయి కాబట్టి, ఫిర్యాదులను నమోదు చేయడానికి సంతలలో సదుపాయం అందుబాటులో ఉండాలి.
- ఐటీడీఏ పీఓలు/జిల్లా కలెక్టర్లు చివరి మైలు సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలి.
- బీసీ/CSPలను నియంత్రించే వ్యవస్థలు చాలా బలహీనంగా ఉన్నాయి అందువలన గిరిజనులు నష్టపోతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# అనుబంధం: సిఫార్సుల కోసం ఫార్మాట్‌లు

## I. బ్యాంక్ ఖాతాదారుల కోసం మీ హక్కులను తెలుసుకోండి (KYR).

1. మీరు బ్యాంకు ఖాతా తెరిచినప్పుడు బ్యాంకు తప్పనిసరిగా పాస్‌బుక్ ఇవ్వాలి.
2. మీరు మీ పాస్‌బుక్‌ను ఎప్పుడైనా ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.
3. మీరు SMS సేవల కోసం బ్యాంక్‌ని అభ్యర్థించడాన్ని ఎంచుకోవచ్చు, తద్వారా మీరు మీ బ్యాంక్ ఖాతా నుండి ప్రతి లావాదేవీకి SMS పొందుతారు. అయితే, SMS సేవలకు ఖర్చు అవుతుంది.
4. మీరు బ్యాంక్ ఖాతాను తెరిచినప్పుడు లేదా మీ ఖాతా రకం మార్చబడినప్పు-డు కింది వాటి గురించి మీరు స్పష్టమైన వ్రాతపూర్వక సమాచారాన్ని పొందాలి
   a. బ్యాంక్ ఖాతా రకం (ఉదా: జీరో బ్యాలెన్స్ ఖాతా, ప్రాథమిక పొదుపు ఖాతా మొదలైనవి)
   b. అటువంటి ఖాతాతో అనుబంధించబడిన అవసరాలు మరియు ఛార్జీలు (ఉదా: కనీస బ్యాలెన్స్, ఉపసంహరణ మొత్తాలపై పరిమితులు, గరిష్ట డిపాజిట్ మొత్తం, ఏదైనా ఉంటే) అన్నీ స్థానిక భాషలోనే.
5. ఆ ప్రాంతంలో CSPలు/BCలు ఉన్నప్పటికీ మీరు డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు బ్యాంక్ బ్రాంచ్ నిరాకరించదు.
6. బ్యాంకు శాఖలో ఒక నెలలోపు అనుమతించబడిన లావాదేవీల సంఖ్యకు పరిమితి ఉండకూడదు.
7. మీకు వ్రాతపూర్వకంగా కమ్యూనికేట్ చేయకుండా బ్యాంక్ మీ ఖాతాను మూసివేయడం లేదా స్తంభింపజేయడం కూడదు. ఖాతాను మూసివేయడం లేదా స్తంభింపజేయడం గురించి వ్రాతపూర్వక సమాచారం ఇస్తూ ఖాతాను మళ్లీ తెరవడం లేదా బ్రతికించడం ప్రక్రియ కూడా పేర్కొనాలి.
8. మీ వ్రాతపూర్వక అనుమతి లేకుండా మీ బ్యాంక్ ఖాతా రకాన్ని మార్చలేరు.
9. స్థానిక భాషలో మీ వ్రాతపూర్వక అనుమతితో మాత్రమే మీ బ్యాంక్ ఖాతాను మీ ఆధార్‌కి లింక్ చేయవచ్చు.
10. మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన ఏవైనా రుణాలను క్లియర్ చేయడానికి బ్యాంక్ మీ సాధారణ ఖాతా బ్యాలెన్స్‌ను డ్రా చేయకూడదు.
11. ఫోన్ ద్వారా మీ బ్యాంక్ ఖాతా వివరాలను డిమాండ్ చేసే హక్కు ఎవరికీ లేదు.
12. మీ ఫోన్‌లో వచ్చిన OTPని ఎవరితోనూ షేర్ చేయవద్దు, వారు బ్యాంకు అధికారులు అయినప్పటికీ.
13. బ్యాంకు లావాదేవీల సమయంలో మీకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, బ్యాంకు అధికారి తప్పనిసరిగా మీకు సహాయం చేయాలి



## లిబ్ టెక్ ఇండియా గురించి:

భారతదేశంలో ప్రజా సేవల మెరుగుదలపై ఆశక్తి కలిగిన కొందారు ఇంజనీర్లు, సామజిక కార్యకర్తలు మరియు సామాజిక శాస్త్రవేత్తలు కలిసి లిబ్ టెక్ ఇండియా పేరుతో ఒక బృందంగా ఏర్పడి ఆంధ్ర, తెలంగాణా తో సహా దేశంలో పలు రాష్ట్రాలలో పని చేస్తు-న్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు నివేదికలు అందించడం లిబ్ టెక్ ఇండియా కార్యక్రమాలలో ఒకటి.

## లిబ్ టెక్ ఇండియా బృందం:

Anuradha De, Apurva Gupta, Bhaskar Rao Vanthala, Chakradhar Buddha, Diwakar Mantri, Kishore BDS, LakshmanaRao Korra, Laavanya Tamang, Malleswararao Pangi, Manisha Diggi, MatyaKondaBabu Jartha, Nanhku Singh, Naveen Gajjalagari, Parul Saboo, Rajendran Narayanan, Rajesh Golani, Sabhil Nath Paikra, Sakina Dhorajiwala, Suguna Bheemarasetti, Rahul Mukkera, Venkata Krishna Kagga, Vivek Srinivasan.

Photos and design: Vishal Bhutani

@LibtechIndia @libtechindia LibTech.in

EMAIL: CONTACTUS@LIBTECH.IN | +91 92465 22344